శ్రీకృష్ణ కర్ణామృత శ్లోకములు

13336

శ్రీలక్ష్మీనృసింహసహాయం.

సరసకవి బోడిచెర్ల సుబ్బకవి

విరచితంబగు

1 కృష్ణకర్ణామృతము — 2 మేలుకొలుపులు

3 సరస్వతీదండకము — 4 రంగమంజరి

5 అక్షరమాలయను నాయుబీజములు.

323

ఇది

గ్రంథకర్తగారి పౌత్రుండగు

బోడిచెర్ల వెంకటరాఘవుగారిచే

ప్రచురింపబడియె.

బి. కే. స్వామిచే

బెజవాడ వాణీ ముద్రాక్షరశాలయందు

ముద్రింపబడియె.

1911.

శ్రీశంకరాచార్య విరచిత

శ్రీకృష్ణకర్ణామృత శ్లోకములు

3 2 3

వాటికి పద్యముల రాగరసమగునట్లు సుబ్బకవి రచియించినది.

కేదారగౌళిరాగము.

శ్లో॥ కరారవిందేన పదారవిందం । ముఖారవిందే వినివేశయంతం ।
వటస్య పత్రస్య పుటేశయానం । బాలంముకుందం మనసాస్మరామి.

చ॥ కరసరసీరుహంబున పదపద్మముబూని వనితా
మరసమునన్ వహించిమహిమన్ వటపత్రపుటాభిరామమున్
వరదగ పవ్వళించిన సుబాలుని సుందరునిన్ ముకుందునిన్
గరుడగిరీంద్రునిన్ ఘనముగాగని నే నమస్కరించెదన్.

అటతాళము.

స్మరణజేసెదనూ, నేనూ । మదిలోనూ స్మరణజేసెదనునేనూ ।

ప॥ కరుణానిధివై గరుడాచలమున బరగుముకుందూని పరమానందునీ స్మరణా॥ పు॥ ప॥ నీలవరదదేహునీ మానితజనలోలుడైన సుబాహునీ । మేలైన కరుణాలవాలుని జగదేకశీలునీ గోపరిపాలునీ బాలునీ॥ స్మరణ॥

వరపుత్రియగుగంగానూ ముద్దిడుకొన్నా । కరణిమోదమెసంగనూ । కరపద్మముచేపాదా కమలామువదనాబ్జ । వరమందుదాల్చిన వటపత్రాశాయినీ॥ శరణు॥ ౨

సరసీరుహామిత్రూనీ రామాముఖా సరసీరుహనేత్రూనీ । వరద్యునీయాధావా వంశాంబుధీ సుధాకరుని సుబ్రహ్మణ్యకవి నేలమనినిన్॥ స్మరణ॥ 3

కళ్యాణి రాగము-

శ్లో॥ రాధాపునాతు జగదచ్యుత దత్తచిత్తా, మంతానమాకలయతే దధిరిక్తపాత్రే। తస్యాస్తనస్థ బకచంచలలోలదృష్టి। దేవ్యాపి దోహినహియోదుషభంనిరుందన్.

చ॥ వలమురుదాల్చుడైమనసు వర్ధిలుకవ్వము వట్టిచట్టిలో
పలనిడుజిల్కు రాధ యలభామినిగుబ్బలు పూలచెంప్లుగా
గలయగజూచి ముద్దుకురిగట్టిడి పిండిన మేటిగారుడా
చలపతిసిర్వ్రేకమితి సల్పుదురెల్ల జగత్పవిత్రముల్.

ఆదితాళము-

యేకచిత్తమే లోకపావనాము। జోకజేసుగాకా॥ ప॥ శ్రీకల శాంబుధి జాకాకుల తారాలైకొన్నగారు డాద్రీకలతూనిపై॥ యేక చిత్త॥ పు॥ ప॥

పట్టాగసందూని పట్టిమీాదదృష్టి। పెట్టిపరవశమూనా వట్టిచట్టి లోనట్టే కవ్వమును బెట్టి జిలుకుచున్నాట్టి రాధికా॥ యేక॥ ౧

అంతలోనెనై యింతిచన్నులుపూల బంతూలనుచుచూపూ। గంతులెసగగాగని బనివనికురిమింతగవైచు కివినిబిలికినహరి॥ యేక॥ ౨

మానకాసుబ్రహ్మణ్యాకవికి బహుమానముగాబెనచి। గానవహా నియానొనను మురళీగానలోలుడై ఘనమైనహరి॥ యేక॥ 3

రేగుప్తిరాగము-

శ్లో॥ దేవకీతనయ పూతఃపూతఃనారీ। చరణోదకదాతక యద్బహు। శ్వేతధనుంజయ సూతః। కింకరిష్యతి సమేయమదూతః॥

చ॥ అమరగదేవకీతనయు నర్చనజేసి పవిత్రుడైతి సం
భ్రమమున పూతనారివరపాద జలంబునశుభ్రమై తిను
త్తమనరసారధిస్మరణ తత్పరుడైతినిగాని దానికిన్
యమభటుడేమిసేయగల డాగరుడాచల ధాముడేలగన్॥

రూపకతాళం-

ఏమి సేయగలడూ యమభటుడేమి సేయగలడూ॥ ప॥ శ్రీమహా మహిచెలగుగరుడ గిరిధాముఁడైన హరిదయగలిగిన నన్నేమి॥ వు॥ ప॥

పూతనాప్రహారి। వరకంజాతకలితవారి। జాతపూతుఁడై చేతో మోదమున ఖ్యాతిగొన్నగత కల్మషుడగు॥ నన్నేమి॥ ౧

దేవకీతనయుని వరభూదేవ భావమయుని। ధీవిలసిలు పూజా వందనములు॥ సేవలు జేసే పావనుడగు॥ నన్నేమి॥ ౨

వరసుబ్రహ్మణ్యాకవి మేలెరిగియు కారుణ్యాశరధియైన। నరుని సారథిగరిష్ఠ। స్మరణాసుధారసపరవశుడగు॥ నన్నేమి॥ 3

ఆరభిరాగం-

శ్లో॥ వదనే నవనీత గంధవాహం। వచనే తస్కరచాతురీ ధురీణం।
నయనే కుహనాశ్రుమాశ్రయేథ। చరణే కోమల తాండవం కుమారం॥

చ। కడునును పైన వెన్నయు మొగంబున గంధపుబూత గాతగుఁ
నుదువులు కల్లరికమున నోరలరఁ ధరచౌరు బేర్కొనఁ
నెడనెడకన్నులఁ కపట నీరెసగఁ చిరులైన గంతులే
ర్పడ నెడలఁ మెలంగు ఖగపర్వతవల్లభు నాశ్రయింపుమా.

ఆదితాళము-

ఆశ్రయించినే నాత్మనెంచుమా ఆనందోదయుని॥ ప॥ ఆశ్రమ నిష్ఠాగరిష్ఠులై శ్రమించువారలే। నిజాశ్రితులైన శ్రీగరుడాచలమేలినవాని॥ నాశ్రి॥ వు॥ ప॥

గోముగలనెమ్మోము నను వెన్నగంధావు పూతాగా మెరయగా ధీమహిమగన్నా। స్వామినీలోకైక పూర్ణకాముని సద్గుణాగణా। స్తోమ శ్రీవైభవా। సుత్రాముసీజగదభిరాముని॥ నా॥ ౧

మాటిమాటికిజూటు గనుపింపా। మేటిమాటలాసీటు నెరువగ సాటిసాటింపా। ఆటలానానాడేటివానీ। తేటూలనేల్ కనులాకల్ల। నీటిచేద్దన రేటి కపటానాటాకుఁడైనవాని॥ నాశ్రి॥ ౨

మేలు మేలని వేలుపులుమెచ్చా కవిసుబ్రహ్మణ్యానేలినానిజలీలా నూహెచ్చా । సోలుచూపాదములానూ । సుశ్రీలుగుల్కు మృదునాట్యము । లోలిసల్పుసుశీలుని కృపాలవాలూవి బాలూని॥ నాశ్ర॥

భైరవిరాగం-

శ్లో॥ అయ్యాపరచినచేతః ప్రారంభోజనేత్రం । శబరకవిచంచత్పింఛదామాభిరామం । బలప్రితుఫలనీలంవల్లి విభాగధేయం । నిఖిలనిగమవల్లీం। మూలకందంముకుందం॥

చ॥ తెలివిగనొందుమీాపరచితిఁ మనసానవసారసాక్షునిఁ
కులుకలరఁ శిగఁ నెమిలికుంచము రేహాలి నీలవర్ణునిఁ
విలసితవల్లవిధవుని బేదలంశో శ్రయమూలకందమై
యలరుముకుందునిఁ ఖగకులాధ్యున రేంద్రుని యాదవేంద్రునిఁ

ఆదితాళం-

మనసాపరచితినీ జేసికొని మనవేమేలుగొనవే॥ ప॥ వినుతాసుతానకామునతానతిమోద । మునదనరీ నన్వనజదళాక్షునీ॥ మనసా॥ఉ॥

హరినీలాంగుని హరుషామెసగాగోప । తరుణీమణులామణులా । కరణిదనరసారా । చరణాశోభనాభరణములు గావకాభరియించినవానీ। మనసా॥ ౧

యాదవకులతిలకా । యలరుముకుందా మాధవామధుసూదనుడా । మోదముతోడను భేదములేక గరుడాచలమేలినవాని॥ మనసా॥

నీలాంబర రాగము-

శ్లో॥ వేణీమూలేవిరచిత ఘనశ్యామపింఛావచూడో । విద్యుల్లేఖావలయితహిమస్తుంగపీతాంబరేణా । మామాలింఘఁ మరకతమణి స్తంభగంభీరబాహు । స్వాప్నేదుష్వ్రతరుణ తులసీభూషణో నీలమేఘః॥

చ॥ జడవుడమిఁ శిగఁ నెమిలికుంచల రేహారినీలవర్ణునిఁ
మణికంభజృంభణ బదారెడుదీర్ఘఁ బాహువుల
కబ్బుగకౌగిటజేర్చి శ్రీనిపూనిగారుడగిరి
నేలగంటికలలో తులసీదళధామునిఁ హరిఁ.

ఆదితాళము.

కలలోకంటిని తమ్మికంటిని కంటినీ॥ ప॥ చెలువైన వైనతేయా చలమూ గారుడాచలమూ। నేలినా। హరినీ॥ కల॥ వృ॥ ప॥

నిడువైనా జడామొదట నీలామేఘముకై। వడినీనేమిలిరుంచా। వైఖరిమించా। సుడిగొన్నా క్రొమ్మించూ జడనూ పసిడివల్వా నడుమందూ చెన్నొందు। నవమోహనాంగునీ॥ కలగంటి॥ ౧

మిన్నుకైనమరకతా మణిస్తంభాములజ్యం। భణమూగల్గినా నిజాబాహల్వావ్రాలల రాగా। గణుతింపరాని లక్షణావతియగు దామామణినీ కౌగిటజేర్చి మనసురంజిల్లాగాను॥ కలలో॥ ౨

సుబ్బకవివారిచే చెప్పబడిన మేలుకొలుపులు.

ఉదయరాగం.

మేలుకోనరా, జారాచోరా మేలుకోనరా మేరూధీరా। మేలుకో నవనీతమును గోనజాలచే శాయే కృష్ణా॥ మేలుకొనరా॥ ప॥

తరుణులరుదుగ హరిహరీనీ। చరణసరసీరుహాము లేగతి, కరుణమము నెరబ్రోవుమనుచును। హర్షమున లేచీ॥ మురిపెమున నెమ్మోములకు సుందరముగా పసుపలదిభసితము। గురుతుగాధరియించి దధిబలు దరుచుచున్నారూ॥ కృష్ణా॥ మేలుకొనరా॥ ౧

తొల్లిలోపవళించిమరిపి। విట్లునిద్దురబోవదగునా, నీట్లుమీరగలేచి నీసరి। బోంట్లతోగూడీ। ఆట్లపాట్లను వేట్కముద్దుల మాట్లభామలయిండ్లలోపల। వుట్లపైగల చట్లదించే జూట్లవేళాయే॥ కృ॥ ౨

చిన్నిముద్దులయన్నబలునీ। కన్నమున్నై ఎయున్నబలరా। మన్నతిన్నగలేచి యెన్నెన్నివిధములనూ। నిన్నుదలచుచు జిన్నియావుల గన్నిటిని దరముచునుమందకు పొన్నుగాజనగోరి నీకును వెన్నయిచ్చేను॥ కృ॥

మొలకనవ్వులగులుకు నీనె । మ్మొగమునను మేలైనకస్తూరి । తిలకములదేగాని బలువేట్కలలరయీావేళా । సలలితంబుగ లేచి గరుడాచల నివాసుని కరణిధరణిని । విలసితంబైనట్టిపూజలు వెలయుదువుగానీ॥కృ॥

మరియు॥ వందనముయతి బ్రహ్మచారికి । వందనముయతి చక్రధరునకు । వందనముమాపాలదత్తాత్రేయయోగికినీ॥ హరికినీ॥ వంద॥

నీరుకావులు వుల్లజడలును గీరునామము యూర్ధ్వపుండ్రము । శోరనుగు కృష్ణాజినము పులిశోలుభూతియునూ । గోరోజనము మేధా విభాట్టును కోలచె బులుపు నముద్రలు । తీసుకలస్ఫటికాక్షదత్తాత్రేయ యోగికినీ॥ హరికినీ॥ వంద॥ ౨

రాగముంజయు చారుమకుటము రత్నకంబళి తులసిపూసలు యోచవేట్కయు యోగదండము యోగవాగాలూ తీగవెలపినకోన్న జందెము దేవపూజధరించిమించిన త్యాగభోగియైన దత్తాత్రేయయోగికినీ॥ హరికినీ॥ వంద॥ ౩

కాశిగంగాస్నానసేమము కలదుమాపురియందునిత్యము చేసెగృహమున భిక్ష జేయుచు పృథ్విదిరుగుచునూ॥ ఈసుడగు కొల్లాపురంబున శేషతల్పమునందుహరిక్రియ శేషశాయియయినదత్తాత్రేయయోగికినీ॥ హరికినీ॥ వంద॥ ౪

సరస్వతీ దండకము.

శ్రీమత్సరోజాత- జాతస్యపూతా- హితాతీతచేతా - నతత్రాతమాతా- గుణోపేతవాణీ- సుధాసారవాణీ- లసన్నీలవేణీ - సుపాణీ - పురాణీ- సుకల్యాణి శ్రీశారదాంబా- జితాశ్చందుబింబా - సుభక్తావలంబా- మదంబా- కృపాంబోధివై- లోకులకు బ్రోచు - నిన్నెన్నగా పన్నగా- ధీశుకుకు శక్యమా - దివ్యమాణిక్యమా - దేవి నీతీర్పు నానేర్పు

పేరొప్పగా౯ దండకస్ఫూర్తి౯ పూదండగా౯ సత్కృతుల్ కొమ్మయా
తమ్మిచూల్కొమ్మ నీ విమ్మహి౯ - ఋగ్యజుస్సామముల్ వేణిమీమాం
స ధమ్మిల్లమూలంబు సన్మస్తకంబు౯ శిఖగ్శాస్త్రము౯ - ఫాలమే ఆ
స్యము౯ పాదమాంతంబు- భ్రూమధ్యము౯ శ్రౌతము౯ గండభాగంబు
లెన్న౯ నిరంతంబు చెక్కుల్ చెవుల్ తర్కము౯ నేత్రము౯ జ్యోతిషం
బు౯ - లసత్సీక్షయు౯ ఘ్రాణముల్ దంతపంక్తుల్ - సుశిల్ కావ్యముల్
జిహ్వాయు౯ శబ్దశాస్త్రం- బధో దంష్ట్రియు౯ - గీతమే గ్రీవము౯ - గబ్బిగు
బ్బల్ అలంకారశాస్త్రంబుల౯ - వాస్తుశిల్పంబులే బాహుయుగంబు
సాముద్రికం బేకిరంబు౯ మహాదీపికే సిద్ధాంతమే మధ్యము౯ పక్క
లే స్మ్రుతుల్ - పిక్కలే కల్పముల్ - సత్కళాశాస్త్రమూరుల్ - సచ్ఛం
దంబు జంఘల్ సునాట్యప్రబంధంబు లంఘ్రుల్ - తగ౯ భాసురంబైన
మూర్తి౯ ప్రకాశంబుచే నొప్పు శ్రీభారతీ మున్ను యామారతీ శీలినై నే
రితీ - నీదయ౯ గోరితీ - పాపముల్ మీరితీ - సారసాక్షీ కటాక్షించు మో
ప్పాళ పృథ్వీసుతత్త్వాత్మచే గంధము౯ భాసురాకాశ తత్త్వాత్మచే పు
ష్పము౯ - వాయుతత్త్వాత్మచే ధూపము౯ జ్ఞానతత్త్వాత్మచే దీపము౯
అమృతత్త్వాత్మచే దివ్యనైవేద్యము౯ సర్వతత్త్వాత్మచేకూర సర్వోపచా
రంబుగా బూజగావించి హస్తంబుల౯ మోడ్చి సద్భక్తితో నిశ్చలంబై
న చిత్తంబుతో౯ వాక్సతీ బ్రోవుమంచు౯ స్తుతుల్ జేయ నాకామ్య
మీడేరగా నాయురారోగ్య వాక్ప్రాభవా పేతను౯ జేసి రక్షించు నీ
కాగమమ్మా శిరుల్ గ్రమ్మ నెమ్మి౯ సువర్ణాద్రి లక్ష్మీనృసింహాంఘ్రి నీరేజ
సారంగమై యొప్ప శ్రీ సుబ్బరాట్సత్కవి౯ గన్నతల్లీ జగత్కల్పవల్లీ స
దా పాహిమాం పాహి పాహీ॥

క॥ వాణీ మంజులవాణీ । వీణాపాణీ భుజంగ ◆ వేణీ శ్రీబ
హ్మాణీ కళ్యాణీ పూ । బోణీ కరుణించుమమ్మ ◆ పుత్త్రింబోమ్మా॥

రంగమంజరి.

శ్రీవిరజానది చెల్వముగనునది - కావేరీనది కాంచినఆనది - అల
రగతీర్థములాడగపొందుగ - తొలుతటిపాపము తొలుగనుముందర -
అరుదుగకుచిన స్త్రంబులదాల్చుక - సంధ్యావందన సత్కర్మంబుల - పొం
దుగదీర్చుక పూర్వజముఖమై - అలపడిగా పద్మాసనమిడుకొని - జాలాం
ద్రంబులు చేతులుమొగుచుక - మరువకగురువుల మదిలోనునుచుక - మ
రియస్తాక్షరి మరిజపియింపుచు - రాగద్వేషవు తీగలమదినై - రాగ్యంబ
ను పెనురంపముద్రుంచియు - పంచేంద్రియముల చంచలముడుగుచు
పంచవాయువులు పదిలముచేసుక - సాదరప్రణవ స్వరయుక్తంబుగ - నా
దబ్రహ్మానందమునొందుచు - కదలకనాభీ కందరాళమున - పొదవినకదళీ
పుష్పముగంటిని - దళములుమెనిమిది గలిగినపుష్పము - చెలువుగశంఖ
పు ఛాయలపుష్పము - మదిరామాయణ మంత్రద్వయమున - అదివికసిం
చిన యంతటరయమున - అంతటచంద్రుం డాకడసూర్యుం - డంతటనక్రో
ణంబామీందట - క్రోణమధ్యమున ఘనముగతేజము - ఘనతేజంబని
గాంచెటిరంగము - పొన్నలుపొగడలు పోకవనంబులు - కన్నులపండువు
గలిగినరంగము - తమ్మికొలంకులు తావెరఘుమ్మని - తుమ్మెదమోతలు
తో గలరంగము - వీధులువీధులు విమలహారిణిమ్మలు - శ్రీధరకోత్తటిశ్రీ
విభురంగము - మెక్కడజూచిన పెక్కువైష్ణవులు - అక్కజముగ చె
న్నలరినరంగము - వేదసారమై వెలసినరంగము - ఆదిమతిరుపతియైనది
రంగము - నారదాదిముని నాట్యమురంగము - కలవలయముగా గలిగి
న రంగము - మునులకునెల్లపు డనువగురంగము - ఆపురమున సప్తాభర
ణంబులు - గనిగోపురముల గనిగొబ్బునచే - రితి గరుడునిగాంచితి గరు
డగంభమున - వరునతొకనుగొన వలయామందర - పొందుగ చంద్ర
పుష్కరణిలో - ఆనందముగా స్నానముజేసితి - శ్రీరంగనాంచారు
సేవించితి - నారసింహులకు నర్మిలిమ్రొక్కితి - చూరగుడుత నాంచా

రులగనుగొని - ఆడితిపన్ని ద్రాళ్వారులగని - శిష్యశీనుల వినుతులగం
టిని - మరిపోవుచు రంగమంటపములగని - ద్వారపాలకుల దర్శనమా
యెను - కారణబంధుల గన్నట్లాయెను - భాష్యకారులకు భక్తితో
మ్రొక్కితి - వారలవీడ్కొని వాకిలిగడచితి - సారమైనముని సజ్జయు
గాంచితి - సజ్జకుమున్నెడి సయ్యానివలదని - శ్రీవాసుదేవుల సన్నిధిజేరి
తి - ఆదిమునిప్రణవాకారంబై - వేదశృంగమై వెలసినభవనము - కళ
కళమనగా చిలకలపలుకులు - దిలకించెటి జగధీసునిభవనము - మనము
ల ర గ నా మం ది ర ము న గా - మ ణి మ య పీ ఠి ని మ ణి నే
గాం చి తి - మ ణి మ య పీ ఠి ని ఫ ణి ప తి పా న్పు న - వేడుక
తో పడమటతలయైదాపల - మోమైశయనించిన రంగేశుని - గంటిని
యురమున లక్ష్మిశిరసునతులసీ - పరిపరిపువున భూమిపురందర శ్రీ - చరణద్వ
యమున సురనదియెప్పుడు - శంఖచక్రము శ్యామిగదయును - అంకిత
ఖడ్గములైదునుగంటిని - శ్రీదేవిభూదేవిమృదు - పాదములొత్తెటి మో
దముగంటిని - తుంబురనారద తుమురస్వరములు - తంబురవీణాల సర్వ
ముగంటిని - ఆదియందు బ్రహ్మాదులుగాంచిన - ఆదిమదేవుని అందము
గంటిని - జానకినాథుని చేతపూజగొని - దీనశరణ్యుని చెలువముగంటిని-
దశరథపూజల దనసినదేవుని - వగసరిభావుని వైయ్యానగంటిని - దక్షిణ
ముఖమై తలచివిభీషణి - వీక్షించిన సర్వేశునిగంటిని - మచ్ఛపమైసుర
గణములుపొగడగ - అచ్చుగమందర మెత్తినదేవుని - హేమాక్షునితా
నప్రనదునిమిన - భూమికియిరువై పొరళినదేవుని - తెల్లనితిరుమణి తిరు
చూర్ణంబులు - నల్లనికస్తురి నలదినవర్ణము - యెల్లలోకముల తల్లికిజూ
పిన బల్లిదుడగు గోపాలునివదనము - భూతకిప్రాణము బుక్కిటపట్టిన -
సీతారమణుని చెలువపువదనము - కన్నులపండువుగా నవనీతం - యెన్న
కృపాలుని చిన్నినివదనము - తెల్లనికలువల దెగడెటికన్నులు - నల్లని
చూట్కులు నగడెడిచూట్కులు - కామునియుండ్లా కామునిగెలిచియు-

కాముని జనకుని కనుబూబొమ్మలు - తిలపుష్పముతో దీటగు నాశిక - కే
తకముల చెన్నలరు న్మృహాసం - పలచన చెక్కులు పగడపువాతెర - కలకం
ఠధ్వని గలిగిన కంఠము - శంఖచక్రము శ్యామిగదయును - పంకజనాభు
ని పద్మము చేతులు - పరగ కిరీటికి భారతరణమున - అరదంబరిపిన బిరుద్ధ
గు చేతులు - స్నేహోత్సవముగ నెరసాందీపుని - పుత్రుని దెచ్చిన పుణ్యప్ర
చేతులు - వనమాలయు శ్రీవత్సము కౌస్తుభ - మణి దాల్చిన శ్రీమంతుని
వక్షము - కందర్పుని చెలి చంద్రునికిని చెలి - అందరికెప్పుడు యిరువదిన
క్షము - పరుడగు తనయుని మమతనెప్పుడు - యేమరక బ్రోచిన యిరు
వదివక్షము - తొమ్మిది బ్రహ్మలు తోలపుట్టవగా - నర్మిలి బ్రోచిన నిభనా
భీలం - పికిలదండలు పినపినగంటలు - చాలగ గట్టిన సజ్జపుమజ్జం - రోలగ
ట్టిన రోయక మద్దుల - గద్దరితనమున కడగియశోదకు - విద్దెలజూపుచు
ముద్దుగ పదములు - కాళియఫణిఫణ నేలక్రమోలుచు - మ్రోలుచునా
డిన బాలునిపదములు - శకటాసురుడను ప్రకటదానవుని - వికలము చేసి
న విష్ణునిపదములు - రాతికి ప్రాణము ఖ్యాతిగనొసగిన - సీతారమణుని
చెలువగు వదనము - కన్నులపండువు గాగనుగొనినే - విన్నపమిట్లని వి
న్నవింతునే - ఆవాహనమో భావజజనకా - ఆసనమో కమలాసనుతం
ద్రీ - అర్ఘ్యము అర్ఘ్యపువస్తువ - అర్ఘ్యశిపులోకా రాఘ్యపరాక్రమ - మధు
పర్కమ్మిది మధుసూదనుడా - ఆచమనంబిది ఆచామగోచర - స్నానంబి
దిగో దీనశరణ్యా - వస్త్రంబిదిగో పరవస్త్రశిఖామణి - బ్రహ్మసుత్రమిది
సింహపరాక్రమ - ఆభరణంబులు వైభవమూర్తీ - చందనమిదిగో నంద
ముకుందా - అక్షతలిది ఫాలేక్షణసన్నుత - దశవిధతులసీ దళపుష్పార్చ
న - అసదృశవైభవ అర్చనలదిగో - ధూపంబిదుగో పాపవిదూరా - దీ
పము శ్వేతద్వీపనిరాముడ - నైవేద్యంబిది దైవశిఖామణి - ప్రాశాళంబి
ది పరమపవిత్రా - తాంబులమిది పీతాంబరధారీ - మంత్రపుష్పమిది మను
పునరాధ్యా - సంతతమున గణసన్నుతినీకు - పేదలపాలిటి పెన్నిధివనిసీ

పాగములకనే భక్తినిర్మొక్కెద - దాసులదాసుల దయతోడుతనే - చేసినపూజలు చేకొనుయోశ్వర - మునులకు పులితేపులుతెత్తివి - హరుడవునీవే అగ్నియునీవే - నరకాసురుడగు నైరుతినీవే - లోపలనీవే వెళుపలనీవే - లోపలవెలుపల చూపులునీవే - చూపులలోపల దీపమునీవే - తెలిసినన్నిటికి దిక్కైయుందువు - అజ్ఞానంబులు అణుచుమోహారీ - సుజ్ఞానునిగా జూడుము శ్రీహరి - హరిహరినాధుని అప్పనమంత్రికి - తిరుమలాంబకును వరసుతుశ్రేష్ఠు - కరమరుదుగతా వరతనయులలో - పరిపాపాటిగ శ్రీరామభక్తుడు యిరువున - రంగధామునకు రత్నహారముగ - మంజిలిపదమున మంజిలిజెప్పుచు - మానవులదినె మ్మనమనభక్తిన - వగసరిభావున నైయ్యానజదివిన - దారిద్ర్యంబులు భోరున తొలగును - సంధ్యవేళను చదివినపుణ్యులు - వరసంపదతో వర్ధిలుచుందురు - మధ్యాహ్నంబున మరిపఠియించిన - హృదయంబున శ్రీహరితానుండును.

మంగళం కోసలేంద్రాయ - మహనీయగుణాత్మనే - చక్రవర్తి తనూజాయా - సార్వభౌమాయ మంగళం - విశ్వామిత్రాంతరంగాయ - మిథురానగరీపతే - భాగ్యానా పరిపాకాయ - భవ్యరూపాయమంగళం - సీతాకాంతాయ దాంతాయ - పీతాంబరదళాయచ - రాజీవదళనేత్రాయ - రామచంద్రాయ మంగళం.

రంగమంజరీ సంపూర్ణము.

సుబ్బకవిచే రచియింపఁబడిన

సీ తా రా మ నా మా వ ళి.

ఆదితాళం - శంకరాభరణరాగం.

అక్షరమాల అనగా వాయుబీజములు } సీతారామా। సీతారామా, శ్రీరఘురామా॥ అనుపల్లవి.

అ. అగణితనామా। అరికులభీమా। ఖగనగధామ। కలుషవిరామా॥సీ॥

ఆ. ఆగమవేద్యా। ఆశ్రితహృద్యా। నాగేశాద్యా। నంతాభేద్యా॥ సీతా॥

ఇ ఇనకులభూషా। హితపరితోషా। ఘననయభాషా। కవిసంతోషా॥ సీ॥

ఈ ఈశ్వరమిత్రా। ఇనశశినేత్రా। శాశ్వితగాత్రా। చారుచరిత్రా॥ సీ॥

ఉ. ఉర్వీజాతా। ఉత్సవచేతా। సర్వోపేతా। సత్యసమేతా॥ సీతా॥

ఊ. ఊర్జితమైన, ఊహితమిచ్చి। ఇజ్జగమూలో। యిలమమ్ముబ్రోవు॥ సీ॥

ఋ. రుద్రుడునీకు। సముద్రుడైనాడు। భద్రముతోడను। భక్తులకావు॥సీ॥

ౠ. రూఢిగనొందుదు। మోదమొందగను। ప్రేముడిపిరుందా।
బరగుముకుందా॥ సీతా॥

ఌ. లుబ్ధులచేతి। లోనివిభూతి। లబ్ధముగీతి। రాజులప్రీతి॥ సీతా॥

ౡ. లూలనమాత్రా। లులమనస్తోత్రా। మూలమేగాత్రా। మునుగను
సుచరిత్రా॥ సీతా॥

ఏ. ఏకులదైనా। యెన్నగమానా। వాకృతితోనా। నలదినజాణా॥ సీతా॥

ఐ. ఐశ్వర్యామ్ము। అనిశాముగ్గమ్ము। నిక్కాముసుమ్ము। నిత్యామునమ్ము॥

ఒ. ఓంకారరూపా। ఊర్జితరూపా। క్లీంకారదీపా। కీశావచాప॥ సీతా॥

ఔ. ఔషధసారా। మైథునభారా। దోషాముపారా। దోలూదువార॥సీ॥

అం. అంమ్మలగన్న। అమ్మనుజన్న। ఇమ్మహినెన్నా। యుండిమేనన్నా॥ సీ॥

అః. సుయశస్సాంద్రా। సుబ్బాకవీంద్రా। జయభౌకవీంద్రా। సత్యసమీంద్ర

ఇది పండిత దాసు శ్రీరామామాత్య విరచితము ౨ మృదుమధుర శైలిలో వ్రాయబడి ౧౨౦౦ పుటలును ౧౦,౦౦౦ పద్యములును గలిగి గిల్టుఅక్షరములతో నిండుకాలికో బైండు చేయబడినది. ౩ సమస్తపురాణములయందుండు కథలును సంగ్రహముగాగాని సవిస్తరముగా గాని దీనియందుగలవు. ౪ శైవ, వైష్ణవ, గాణపత్య, సౌర, కాపాలికాది సర్వమతములవారికి ననుకూలము. ౫ ధర్మములు, మంత్రశాస్త్రములోని ముఖ్యాంశములు, గాయత్రియొక్క మహిమమును సమస్తదేవతా స్తోత్రారాధనాదులు గలవు ౬ తులసీ, సావిత్రి మనసాది శక్తుల కథలనేకములుగలవు. ౭ పాతకాలలో నుపయోగించుకొనదగిన యుపాఖ్యానములు చాలాగలవు. ౮ నాటకములుగాఁ జేసుకొని రసోద్బోధకముగా నుపయోగించు కొనదగినకథలునుగలవు. ౯ సంస్కారపద్ధతుల నవలంబించువారికిని అద్వైతాది మహాసిద్ధాంతములను తెలుసుకొన నిచ్ఛయించువారికిని బాగుగా నుపకరించును. ౧౦ అక్కడక్కడ శృంగార రసోద్బోధకములగు చరిత్రములును గలవు. ౧౧ ఏవిషయమునందైన సందేహముకలిగినప్పుడు ధర్మశాస్త్ర, మంత్రశాస్త్ర, కర్మశాస్త్ర, వేదాంతశాస్త్రముల విషయములో చాలాసంగతులు దీనివలన పరిష్కరించుకొనవచ్చును. ౧౨ ఈ గ్రంధము యిహపర సాధకమని పెద్దలు పరిగణించియున్నారు.

ఇది మిక్కిలి గొప్పపుస్తకమైనను దీనివెల మిక్కిలి సులభముగానున్నదని గ్రంథము చూచినవారు తెలిసికొనవచ్చును.

వెల ప్రతి ౧కి రు 4-0-0 పోస్టుఖర్చులు కొనువారే భరించవలెను.

☞ ఈ గ్రంధము బెజవాడ వాణీముద్రాక్షరశాలయందు దొరకును.

శ్రీకృష్ణ కర్ణామృత శ్లోకములు

13336